క్లుప్తంగా

పాండురంగ స్వామికి ప్రత్యేక పూజలు

వేమవరం(భట్టిప్రోలు): భట్టిప్రోలు మండలం సూరేపల్లి పంచాయతీ పరిధిలోని వేమవరం గ్రామంలో కొలువైన శ్రీ రుక్మాబాయి సమేత పాండురంగ స్వామికి శ్రావణమాసం శుభ శుక్ల ఏకాదశిని పురస్కరించుకుని గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ధారా నారాయణ మూర్తి మూల విరాట్‌కు పంచామృత అభిషేకాలు చేశారు. ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు.

కొల్లూరు ఎస్‌ఐగా ఏడుకొండలు బాధ్యతల స్వీకరణ



కొల్లూరు: కొల్లూరు పోలీసు స్టేషన్ నూతన ఎస్‌ఐగా జి. ఏడుకొండలు పదవీ బాధ్యతలను స్వీకరించారు. బాపట్ల వీఆర్‌లో ఉన్న ఆయనను ఉన్నతాధికారులు ఎస్‌ఐగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. దీంతో గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు పోలీసు సిబ్బంది అభినందనలు తెలిపారు.

సమరయోధుల చిత్రపటాల ఆవిష్కరణ



పిట్టలవానిపాలెం: స్వాతంత్ర్య పోరాటంలో సత్యనారాయణపురం గ్రామస్తులు పాల్గొనడం గర్వించదగిన విషయమని అలకాపురం వాసులు అన్నారు. సత్యనారాయణ పురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, సమరయోధులు మంతెన సత్యనారాయణరాజు, మంతెన కృష్ణంరాజుల చిత్రపటాలను ఆవిష్కరించారు. గ్రామ సర్పంచ్ మంతెన గంగరాజు మాట్లాడుతూ.. తమ తాతల స్ఫూర్తితో ముందుకు సాగుతామన్నారు. విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. మాజీ సర్పంచి మంతెన నరసరాజు, ఉప సర్పంచి భేతాళం వెంకటనరసరాజు, కొత్తపల్లి శివ, స్వామిరాజు, చిట్టిరాజు పాల్గొన్నారు.

బెల్టు షాపుల్లో జోరుగా మద్యం అమ్మకాలు

వేమూరు: వేమూరు మండలంలోని బెల్టు షాపుల ద్వారా మద్యం అమ్మకాలు గురువారం జోరుగా సాగాయి. సెబ్ పోలీసులు షాపుల నిర్వాహకులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడమే దీనికి కారణమని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని జంపని, వేమూరు, చావలి గ్రామాల్లో బెల్టు షాపులు యథేచ్ఛగా సాగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. నిర్వాహకులు బుధవారమే వైన్ షాపుల నుంచి మద్యం తీసుకొచ్చి నిల్వ చేశారని సమాచారం. గురువారం ఉదయం 7 గంటల నుంచే అడ్డగోలు ధరలకు మద్యం అమ్మకాలు ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత గ్రామాల్లో ప్రతి రోడ్డుకు ఒక బెల్టు షాపు ఏర్పాటు చేశారు. అటువైపు కన్నెత్తి కూడా చూడొద్దని ఆయా పార్టీల రాజకీయ నాయకులు చెప్పడం వల్లే సెబ్ పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి.

ప్రకృతి వ్యవసాయంతో తగ్గనున్న ఖర్చు

పెసర్లంక(భట్టిప్రోలు): ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధించడమే కాకుండా ఖర్చు కూడా తగ్గించుకోవచ్చని మాస్టర్ ట్రైనర్ (ఎంటీ) బాలపాప తెలిపారు. భట్టిప్రోలు మండలం పెసర్లంక గ్రామంలో గురువారం ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతు యన్నం సురేష్‌కు వెయ్యి కేజీల ఘన జీవామృతం తయారు చేశారు. ఈ సందర్భంగా బాలపాప మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోందని చెప్పారు. రైతు సాధికారత సంస్థ ద్వారా జెడ్‌బీఎన్‌ఎఫ్ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు, వినియోగదారుల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ వంటి బహుళ లక్ష్యాలతో ఈ కార్యక్రమం ప్రారంభించారని తెలిపారు. కార్యక్రమంలో ఎల్–2 సునీత, ఐసీఆర్పీలు ప్రసన్న, రేవతి, రైతులు పాల్గొన్నారు.

పాఠశాలకు సామగ్రి వితరణ



ఐలవరం(భట్టిప్రోలు): భట్టిప్రోలు మండలం జిల్లా పరిషత్ హైస్కూల్‌కు మాచర్ల భాస్కర రావు, శ్రీరామమూర్తిల జ్ఞాపకార్థం వారి కుమారుడు మాచర్ల ఆదినారాయణ రూ. 40 వేల విలువైన టెంటును అందించారు. గతంలో రూ. 25 వేల విలువైన టెంటు అందించిన విషయం తెలిసిందే. దామర్ల శివరామకృష్ణ, రామ సీతమ్మ సేవా ట్రస్ట్ (మంగళగిరి) కూడా రూ. 20 వేల విలువైన స్పోర్ట్స్ కిట్‌ను వితరణ చేశారు. వీరు రూ. 2.50 లక్షల వ్యయంతో హైస్కూల్‌లో రోడ్డు నిర్మాణానికి ముందుకు వచ్చినట్లు ప్రధానోపాధ్యాయులు మాచర్ల మోహన్‌రావు తెలిపారు.



వేడుకల్లో అలకాపురం సర్పంచి గంగరాజు తదితరులు



చెరుకుపల్లి తహసీల్దార్ కార్యాలయంలో...



చెరుకుపల్లి పోలీసు స్టేషనులో...



చెరుకుపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో..



రేపల్లె తహసీల్దార్ కార్యాలయంలో..

త్రివర్ణం.. సగర్వం!

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం త్రివర్ణ పతాకం వాడవాడలా సగర్వంగా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, సంస్థల్లో జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. సమరయోధుల త్యాగాలను ప్రతిఒక్కరూ స్మరించుకున్నారు. వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని అతిథులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయా కార్యక్రమాల్లో సూచించారు. విద్యార్థులు ఉత్సాహంగా సంబరాలలో పాలుపంచుకున్నారు.



రేపల్లె మోంట్‌ఫోర్ట్ స్కూలులో అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

- ఘనంగా స్వాతంత్ర్య దిన వేడుకలు
- వాడవాడల్లో ఎగిరిన మువ్వన్నెల జెండా
- సమరయోధుల స్ఫూర్తి అందిపుచ్చుకోవాలని ప్రముఖుల సూచన

కొల్లూరు: మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ కమ్మెల నాంచారమ్మ జెండా ఆవిష్కరించారు. కొల్లూరు పంచాయతీ కార్యాలయం, బస్టాండ్ సెంటర్లోని అమరవీరుల స్థూపం వద్ద సర్పంచి ఆర్. విజయ, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ బి.వెంకటేశ్వర్లు పతాకాన్ని ఎగరవేశారు. కొల్లూరులోని బాలుర, బాలికోన్నత పాఠశాలల్లో పాఠశాలల విద్యాకమిటీ చైర్మన్లు జెండా ఆవిష్కరించారు. ఆటలు, చదువుల్లో రాణిస్తున్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పోలీసు స్టేషన్‌లో ఏఎస్‌ఐ అర్జున్, పీహెచ్‌సీలో వైద్యాధికారిణి కావ్యతేజ పతాకావిష్కరణ చేశారు. ఆయా కార్యక్రమాలలో ఎంపీడీఓ ఐ. సత్యనారాయణరావు, డీటీ నిరంజన్, ఆర్‌ఐ త్రివేణి, ఈఓపీఆర్డీ రవిబాబు పాల్గొన్నారు.



భట్టిప్రోలు మండలం సూరేపల్లిలో మువ్వన్నెల జెండాలతో విద్యార్థుల ర్యాలీ



నగరం మండల పరిషత్తు కార్యాలయంలో..



చుండూరు మండల కేంద్రంలో పతాక ఆవిష్కరణలో ఎంపీపీ జాలాది రూబేను

నగరం: మహనీయుల త్యాగఫలితంతో స్వాతంత్ర్యం వచ్చిందని ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య చెప్పారు. మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ జి.నాంచారయ్య, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ భార్గవ్, సామాజిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ రత్నకుమారి, ఎస్వీఆర్ఎం కళాశాలలో ప్రిన్సిపల్ అనగాని హరికృష్ణ పతాకావిష్కరణ చేశారు.

చెరుకుపల్లి: ఎందరో మహనీయుల త్యాగం ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం సాధించుకున్నామని తహసీల్దార్ సీహెచ్ పద్మావతి అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ఆమె జెండా ఆవిష్కరించి ప్రసంగించారు. భట్టిప్రోలు నగరం ఆటో స్టాండ్‌లో ఎస్‌ఐ అనిల్‌కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో వైస్ ఎంపీపీ కొత్తపల్లి సుమలత, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ భీమాబాయ్ జెండా ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో కో–ఆప్షన్ సభ్యుడు ఫారూక్, ఎంఈవో టి.నవీన్ కుమార్, ఈవోపీఆర్డీ సునీత, ఆర్‌ఐ మౌనిక పాల్గొన్నారు.

రేపల్లె రూరల్: రేపల్లె సబ్‌కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి టి.వెంకటేశ్వర్లు, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో హెలా షారోన్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శివపార్వతి, పట్టణ సర్కిల్ కార్యాలయంలో సీఐ మల్లికార్జునరావు పతాకాన్ని ఆవిష్కరించారు.



అలరించిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శన

■ మోంట్‌ఫోర్ట్ హైస్కూలు, రామకృష్ణ పబ్లిక్ స్కూల్‌లలోనూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

రేపల్లె రూరల్: మహాత్ముల త్యాగఫలితమే దేశానికి స్వాతంత్ర్యం అని ఐఆర్ఈఎఫ్ విద్యాసంస్థల అధినేత బిషప్ డాక్టర్ ఇమ్మానుయేలు రెబ్బా అన్నారు. ఆర్‌సీ డిగ్రీ కళాశాల ఆవరణలో పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఐఆర్ఈఎఫ్ విద్యాసంస్థల డిప్యూటీ డైరెక్టర్ జాన్ రెబ్బా తదితరులు పాల్గొన్నారు.

పిట్టలవానిపాలెం: మండలంలోని అలకాపురం గ్రామంలో సర్పంచి మంతెన గంగరాజు జాతీయ జెండా ఆవిష్కరించారు. చందోలు పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ స్వామి శ్రీనివాస్, జనసేన మండల అధ్యక్షుడు దాదా ఆధ్వర్యంలో పెట్రోలు బంకు ఎదుట పతాకావిష్కరణ చేశారు. భవనంవారిపాలెంలో గ్రామ సర్పంచి మోదుగుల శివనాగేశ్వరి, పోతనకట్టవారిపాలెంలో సర్పంచి ఎనుముల శివపార్వతి, సంగుపాలెంలో సర్పంచి ఎనికేపల్లి శివకుమారి, కోమలిలో సర్పంచి శ్యామల నాగిరెడ్డి, పిట్టలవానిపాలెంలో సర్పంచి బొలగాని అరుణకుమారి జెండా ఆవిష్కరించారు.

భట్టిప్రోలు: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జెండాలను చేబూని పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, ఎంపీడీవో జి. చంద్రశేఖరరావు, ఎంపీటీసీ సభ్యులు కొతరపు పద్మావతి, వాకా వెంకట నారాయణ, సూరేపల్లి పీఏసీఎస్ చైర్‌పర్సన్ గోవర్ధనగిరి చినబుజ్జి, ఈవోపీఆర్డీ టి. ఉషారాణి, సూపరింటెండెంట్ సీహెచ్ జలజ పాల్గొన్నారు.



కొల్లూరు మండల పరిషత్తు కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ నాంచారమ్మ

■ భట్టిప్రోలు పరిధిలోని అద్దేపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు విశ్రాంత ఉపాధ్యాయులు బొలిశెట్టి శ్రీనివాసరావు బహుమతులు అందచేశారు.

భట్టిప్రోలు: సూరేపల్లి వీపీజీఎస్ఎం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కూచిభొట్ల శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో పురవీధులలో విద్యార్థులు జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. భట్టిప్రోలు పోలీస్ స్టేషన్‌లో రైటర్ ఎస్. నాగరాజు జెండాను ఎగురవేశారు. టీఎం రావు హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

వేమూరు(చుండూరు): చుండూరు మండల కేంద్రంలోని బోస్ బొమ్మ సెంటరులో ఎంపీపీ జాలాది రూబేను జెండావిష్కరణ చేశారు. గ్రామ సర్పంచి వుయ్యూరి అప్పిరెడ్డి, ఎంపీడీవో సుగుణమ్మ పాల్గొన్నారు.

రేపల్లె రూరల్: మండలంలోని పిరాట్లంక గ్రామంలో సర్పంచి కమతం రమాదేవి పతాకం ఆవిష్కరించారు. కమతం ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కమతం సాంబశివరావు, నాయకులు కమతం విజయకుమారి, శ్రీమన్నారాయణ, బర్మా వీరరాఘవయ్య, చిన్న వెంకటేశ్వర్లు, పులుగుజ్జు కోటేశ్వరరావు, పంచాయతీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వేమూరు : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యల్లమాటి మోహన్ జెండావిష్కరణ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గాజుల హేమలత, ఇన్‌చార్జి ఎంపీడీవో అనూరాధ, గాజుల భాను ప్రకాశ్, తలతోటి సువర్ణరావు, వేమూరు మోషే పాల్గొన్నారు.



పిరాట్లంకలో వేడుకల్లో గ్రామస్తులు



భట్టిప్రోలు పోలీస్ స్టేషన్‌లో రైటర్ నాగరాజు..

అమరుల త్యాగం మరువలేనిది

రాజ్యసభ సభ్యుడు మోపిదేవి



రేపల్లె రూరల్: స్వాతంత్ర్య సమరంలో అమరులైన వారికి ప్రజలు రుణపడి ఉంటారని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం ఆయన జెండా ఆవిష్కరించి మాట్లాడారు. అలాంటి నాయకులను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ, వైస్ చైర్మన్లు గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, నాయకులు అల్లంశెట్టి శ్రీనివాసరావు, షేక్ సుభాని, పెదపల్లి జాన్‌హానోక్, చిమటా బాలాజీ, వీర్లా అంజిబాబు, చిత్రాల ఓబేదు, పట్టెం శ్రీనివాసరావు, వివిధ వార్డుల కౌన్సిలర్‌లు బొలిశెట్టి సత్యనారాయణ, బేతపూడి కోటేశ్వరరావు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



వేమూరు మండల పరిషత్ కార్యాలయంలో..



కొల్లూరు రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు..

సంక్షేమ ఫలాలు అందరికీ అందాలి

ఎంపీపీ చిన్నపోతుల



బాపట్ల: సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు సంక్షేమ ఫలాలు అందించటంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పని చేయాలని కోరారు. అప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, కాగిత సుధీర్‌బాబు, జోగిరాజా, షేక్ సయ్యద్ పీర్, అడే చందు, బుల్లిరెడ్డి, చల్లా రామయ్య పాల్గొన్నారు.



రేపల్లె ఆర్‌సీ డిగ్రీ కళాశాల ఆవరణలో ప్రసంగిస్తున్న ఇమ్మానుయేలు రెబ్బా



భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లలిత కుమారి..

సమరయోధుడి వారసుడికి సన్మానం



మద్దుల వెంకటగిరి రావు మనవడు గిరిధర్‌ను సన్మానిస్తున్న దృశ్యం



భట్టిప్రోలు మండలం వెల్లటూరు హైస్కూల్‌లో విశ్రాంత జవాన్లకు సత్కారం

భట్టిప్రోలు: భట్టిప్రోలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమర యోధుడు మద్దుల వెంకటగిరి రావు మనవడు గిరిధర్‌ను సర్పంచి దారా రవి కిరణ్మయి ఘనంగా సన్మానించారు. ఉప సర్పంచి బూర్లె రామప్రసాద్, పంచాయతీ కార్యదర్శి కోట శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

విశ్రాంత జవాన్లకు సత్కారం

మండలంలోని వెల్లటూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విశ్రాంత జవాన్లు యాకత్ అలీబేగ్, గరికపాటి వెంకటేశ్వరరావులను 22 (ఏ) ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ విద్యార్థులు, ఎన్‌సీసీ అధికారి కొండపల్లి కుటుంబరావు, హెచ్ఎం కె. అరుణకుమారిలు ఘనంగా సన్మానించారు. వచ్చే ఏడాది ప్రతిభ చాటే విద్యార్థులకు నగదు బహుమతులను జువ్వలపాలెంకు చెందిన రవి చారిటబుల్ ట్రస్ట్ అందించనున్నట్లు ఎస్ఎంసీ చైర్మన్ కె. ఆదాం ప్రకటించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి బొజ్జా రవి, ఉపాధ్యాయులు ఆశాలత, శైలజ, జ్యోతి, మురళీమోహన్, శివరామకృష్ణ, రెడ్డి సుధాకర్, శ్రీనివాసరావు, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల చొరవ ప్రశంసనీయం

కొల్లూరు: పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు నగదు బహుమతులు పంపిణీ చేశారు. మండలంలోని అనంతవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో తొలి రెండు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ. 5 వేలు, రూ. 3 వేల చొప్పున అందించారు. తృతీయ స్థానంలో నిలిచినా ఇటీవల అనారోగ్యం కారణంగా విద్యార్థిని మృతి చెందింది. సదరు కుటుంబానికి రూ. 15 వేలు సాయం చేశారు. నగదు బహుమలును 1997–98 బ్యాచ్ పూర్వ విద్యార్థులు అందించారు. పూర్వవిద్యార్థుల చొరవ అభినందనీయం అని సర్పంచి ఎ. ఉషారాణి, ఎంపీటీసీ సభ్యురాలు నాగళ్ల మాధవి పేర్కొన్నారు. పూర్వ విద్యార్థులు చక్రపాణి, మాధవి సోని, ప్రసాద్, సుబ్బారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. శ్రీనివాసరావు పాల్గొన్నారు.



అనంతవరంలో బహుమతులు అందిస్తున్న దృశ్యం

'ఆప్తమిత్ర' సేవలు అభినందనీయం

రేపల్లె రూరల్: ఆప్తమిత్ర సేవా సమితి కార్యకలాపాలు అమూల్యమని మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు, టీడీపీ నాయకుడు శివప్రసాద్ అన్నారు. గతేడాది ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూలులో పదో తరగతిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు సమితి ఆధ్వర్యంలో గురువారం ఆయన ప్రోత్సాహక నగదు బహుమతులు అందించారు. 14 మందికి రూ.లక్ష నగదు బహుమతి అందజేశారు. మొక్కలు పంపిణీ చేశారు. హెచ్ఎం ప్రవీణ, ఎస్ఎంసీ చైర్మన్ సువర్ణ జ్యోతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

– నల్లూరుపాలెం జడ్పీ హైస్కూలులో కూడా సుఖవాసి చెంచయ్య మెమోరియల్ ట్రస్ట్ తరపున సుఖవాసి బసవయ్య నగదు బహుమతులు అందించారు. గోరికపూడి చరణ్‌బాబు, నల్లూరి మైత్రిలకు రూ.10,116 చొప్పున అందజేశారు. ఎస్ఎంసీ చైర్మన్ జనార్దనరావు, హెచ్ఎం స్వర్ణలత, గ్రామస్తులు పరుచూరు రాఘవేంద్రరావు, ఉప్పల సీతారామయ్య, తుళ్లూరి కోటేశ్వరరావు, కె.రామమోహనరావు, లక్ష్మీకుమారి, శివరామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

భట్టిప్రోలు: మండలంలోని పెసర్లంక దేవభక్తుని కోటయ్య జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఆంగ్లోపాధ్యాయులు వి. వెంకటేశ్వరరావు, పూర్వ విద్యార్థులు సంయుక్తంగా నిర్వహిస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ తరపున మల్లోలు రమ్యకు రూ. 25 వేలు నగదు, నూతన వస్త్రాలు అందచేశారు. గత ఏడాది రమ్య పదో తరగతిలో 558 మార్కులు సాధించింది. తండ్రి మరణంతో కుటుంబ భారాన్ని మోస్తున్నందున ఈ సాయం అందించారు. ప్రతిభ చూపిన ఒకటి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులకు గ్రామానికి చెందిన దాత ముమ్మనేని నాగేశ్వరరావు నగదు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ డి. శ్రీనివాసరావు, హెచ్ఎం ఎస్కే మహబూబ్ బాషా, పెదలంక, పెసర్లంక, చింతమోటు సర్పంచులు వేములపల్లి శ్రీరంజని, వేములపల్లి వెంకటేశ్వరరావు, గుమ్మడి శంకరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థినికి నగదు బహుమతి అందిస్తున్న అనగాని శివప్రసాద్



పెసర్లంకలో విద్యార్థినికి నగదు సహాయం అందిస్తున్న దృశ్యం

ఉత్తమ సేవా పురస్కారాలు ప్రదానం

సత్తెనపల్లి: పట్టణంలోని ఎన్ఎస్‌జేసీవోఎం డివిజన్ కార్యాలయ ఆవరణలో గురువారం లస్కర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లకు ఉత్తమ సేవా అవార్డులు సత్తెనపల్లి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.మురళీధర్ అందించారు. ఏపీ వర్క్ చార్జర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరఫున ఇలాంటి కార్యక్రమాన్ని మొదలుపెట్టిన మురళీధర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా కొనసాగించాలని ఏపీ వర్క్ చార్జర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ బాధ్యులు కోరారు. ఉత్తమ సేవా అవార్డులు పొందిన నలుగురు లస్కర్లు, నలుగురు వర్క్ ఇన్‌స్పెక్టర్లను యూనియన్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.